# A.P. REVISED PENSION RULES - 1980

(GO(P) No. 88 Fin. & Plg. Dt:26-3-1980 Revised from time to time & Read with GOMs.No. 100 & 101 F&P Pen-1, dt:6-4-2010)

**1.పదవీ విరమణ వయస్సు :** రాష్ట్ర సర్వీసులో ఉన్న 4వ తరగతి ఉద్యోగులు 60 సంవత్సరముల వయస్సు మిగతా వారందరు 58 సంవత్సరముల వయస్సు పూర్తి అయిన రోజున రిటైరవుతారు. (G.O.Ms.No. 457, విద్య తేదీ:12.10.84 ప్రకారం ఆ నెల చివరివరకు కొనసాగుదురు).

**2. అర్హదాయక సర్వీసు :** (Rule 13, 21, 23) : 18 సం.ల వయస్సులోపు చేసిన సర్వీసు, అనారోగ్య లేదా ఉన్నత విద్య కారణాలు కాక ఇతర కారణాలపై మంజూరైన జీతనష్టపు సెలవులో 36 నెలలకు మించని కాలం, శిక్షగా నిర్ణయించిన సస్పెన్షన్ కాలం, కోర్టు స్టే పైన లేదా విద్యా సంవత్సరాంతం వరకు కొనసాగిన కాలం సర్వీసుగా పరిగణింపబడవు. మిగతా మొత్తం సర్వీసుగా పరిగణించబడుతుంది. G.O.No. 178 Fin. Dt : 17-5-2010 ప్రకారం అప్రెంటిస్ కాలం పెన్షన్ కొరకు లెక్కించబడును.

**3. వెయిటేజీ :** (Rule 26-28) : రెండు కంటే ఎక్కువ దఫాల ప్రభుత్వేతర, ప్రభుత్వ సర్వీసుల మధ్య అంతరాయాలు; రెండు దఫాల ప్రభుత్వేతర సర్వీసుల మధ్య అంతరాయాలు ఆటోమేటిక్‌గా కండోన్ అయి కలుపబడును. సర్వీసు 33 సం.లకు తగితే 5 సం.లు మించకుండా వెయిటేజ్ ఇవ్వబడుతుంది. వాలంటరీ రిటైర్మెంట్‌కు కూడా 5 సం.లకు మించకుండా వెయిటేజీ ఇవ్వబడును. రూల్ 43(5).

**4. పెన్షన్** (Rule 45) **సగటు జీతం : చివరి నెల వేతనం** X 1/2 X అర్ధ సం. సర్వీసు **యూనిట్లు** X 66 అను సూత్రం ప్రకారం పెన్షన్ నిర్ణయించబడుతుంది. వెయిటేజ్‌తో కలుపుకొని 10 సంవత్సరములు ఆపై సర్వీసు గలవారికి మాత్రమే పెన్షన్ చెల్లించబడుతుంది. పైసలెమ్మన్నా పై రూపాయికి సవరించాలి. సగటు వేతనం కొరకు కేవలం చివరినెల బేసిక్ పేని మాత్రమే G.O.Ms.No. 87 F&P Dt : 25-5-98 ప్రకారం పరిగణించాలి. 3 నెలలు, ఆపైన వున్న సర్వీసును ఒక అర్ధ సం. యూనిట్‌గా పరిగణించాలి. 66 అర్ధ సంవత్సర యూనిట్లు మాగ్జిమం అనుమతిస్తారు. పదవీ విరమణ మరుసటి రోజు వార్షిక ఇంక్రిమెంట్ తీసుకునే రోజైతే ఇంక్రిమెంట్‌ను నోషనల్‌గా పెన్షన్‌కు లెక్కించాలి. (G.O.Ms.No.:235, Fin. & Plg. తేదీ: 27-10-1998).

**5. సర్వీసు గ్రాట్యుటీ :** (Rule 45(1)) : 10 సం.లోపు సర్వీసు వుంటే, ఏడాది సర్వీసుకు 1 నెల వేతనం చొప్పున Rule -37 లోని పట్టిక ప్రకారం పెన్షన్ బదులు సర్వీసు గ్రాట్యుటీ చెల్లించబడుతుంది.

**6. డెత్ - కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ :** DCRG : గ్రాట్యుటీ లెక్కించుటకు 3 పద్ధతులున్నాయి. 1.చివరి వేతనం+ DA x అర్ధ సం. సర్వీసు యూనిట్లు x 1/4 2.) చివరి నెల వేతనానికి 16 1/2 రెట్లు 3) 08 (ఎనిమిది) లక్షలు మించకుండా (G.O.Ms.No. 51, Dt : 1-4-2011) గ్రాట్యుటీ చెల్లించబడుతుంది ఈ మూడింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తం చెల్లిస్తారు. అర్ధ సంవత్సర యూనిట్లు 66 మాగ్జిమం అనుమతిస్తారు. G.O.No. 92, Dt : 13-5-2011 మేరకు గ్రాట్యుటీ మంజూరు ఉత్తర్వు వాలిడిటీ కాలం 6 నెలల నుండి 3 సం.లకు పెంచడం జరిగింది.

**7. డెత్ గ్రాట్యుటీ** (Rule 46)(3) : 1 సం.లోపు సర్వీసు వుంటే 3 సం. సర్వీసు పూర్తి చేసినట్లు భావించి చివరి వేతనానికి 1 1/2 రెట్లు, 5 సం.లలోపు సర్వీసు వుంటే 9 సం. సర్వీసు పూర్తి చేసినట్లు భావించి చివరి వేతనానికి 4 1/2 రెట్లు, 5 సం. పైబడి సర్వీసుంటే 18 సం. సర్వీసు పూర్తిచేసినట్లు భావించి చివరి వేతనానికి 9 రెట్లు, 18 సం. పైబడి సర్వీసు వుంటే అదే సర్వీసుకు గ్రాట్యుటీ లెక్కించబడును.

**8.గ్రాట్యుటీ నామినేషన్ - చెల్లింపు :** (Rule 46-47) : (1) భార్య, (2) భర్త (3) కుమారులు, (4) అవివాహిత కుమార్తెలు (5) విధవరాళ్ళయిన కుమార్తెలు, (6) తండ్రి, (7) తల్లి, (8) 18 సం.ల లోపు వయసున్న సోదరులు, (9) అవివాహిత లేదా విధవరాళ్ళయిన అక్కచెల్లెళ్లు, (10) వివాహిత కుమార్తెలు (11) ముందే చనిపోయిన కుమారుని సంతానం - వీరు కుటుంబ సభ్యులు. ఉద్యోగంలో చేరగానే ఒకరిని గాని ఎక్కువ మందిని గాని పేర్కొంటూ నామినేషన్ ఇవ్వాలి. నామినేషన్ లేకపోతే Sl. No. 1 నుండి 4లోని వారికి, వారు లేకపోతే 5 నుండి 11 వారికి సమాన వాటాలలో చెల్లించబడుతుంది. గ్రాట్యుటీ చెల్లింపు 3 నెలల మించి ఆలస్యమైతే 7%, 1 సం. మించి ఆలస్యమైతే 10% వడ్డీ చెల్లించబడాలి.

**9. ఫ్యామిలీ పెన్షన్ :** (Rule 50) : ఉద్యోగి మరణం రిటైరైన తర్వాత లేదా కనీసం 1 సం. సర్వీసు తర్వాత లేదా సంపూర్ణ ఆరోగ్యంలో 1 సం. లోపు సర్వీసులో సంభవించినట్లయితే చివరి వేతనంలో 50% కుటుంబ పెన్షన్ (పెన్షన్ మొత్తానికి మించకుండా) మరణించిన తేదీ నుండి 7 సం.ల వరకు గాని ఉద్యోగి జీవించి వుంటే 65 సం. వయస్సు నిండే తేదీ వరకు గాని (ఏదీ ముందైతే అంతవరకు) చెల్లించబడుతుంది. ఆ తర్వాత నుండి ఆఖరి బేసిక్ పేలో 30% చొప్పున నిర్ణయిస్తారు. ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకై Death Certificate, List of Family Members, Dependants/ Legal Heirs Certificate, Decleration of Non-Receipt of any other pension, descriptive rolles, photos, speciman signature మొదలగునవి నాలుగు సెట్లు తమ కార్యాలయ అధిపతికి అందచేయాలి.

**10. ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపు :** (Rule 50) : సాధారణంగా ఉద్యోగి రిటైరై ఏడు సం. దాటితే చివరి బేసిక్ పేలో 30% ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తారు. నామినేషన్ అవసరం లేదు. ముందుగా భార్య/ భర్తకు జీవితాంతం లేదా పునర్వివాహం వరకు, ఆ తర్వాత కుమారులకు 25 సం. వయసు వచ్చేవరకు, ఆటుతర్వాత కుమార్తెలకు వివాహం అయ్యేవరకు వరుస క్రమంలో చెల్లించబడుతుంది. కుటుంబ పెన్షన్ సాధారణంగా ఒకేసమయంలో ఒకరికి మించి చెల్లించరు. విధవరాలు, విడాకులు తీసుకొనిన కుమార్తెకు, అవివాహిత కుమార్తెకు వయస్సుతో సంబంధం లేకుండా జీవితాంతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించబడును. (G.O.Ms.No. 231 Fin. Pen-1, Dt : 8-8-2008) జీవో నెం. 315, తేదీ: 7.10.2010 మరియు 353, తేదీ: 4.10.2010 ప్రకారం స్పౌజ్ అనంతరం కుమారులు అనర్హులైన తరువాత విధురాండ్రు, చట్టప్రకారం విడాకులు పొందిన కుమార్తెలు, అవివాహితులైన కుమార్తెలు ఫ్యామిలీ పెన్షన్‌కు అర్హత పొందుతారు. వీరికి పునర్వివాహము లేదా మరణం వరకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లించబడును. మానసిక వికలాంగులైన పిల్లలకు జీవితాంతం ఫ్యామిలీ పెన్షన్ లభించును ఉద్యోగులపై ఆధారపడిన తల్లిదండ్రులకు కూడా పెన్షనర్, స్పౌజ్ మరియు ఇతర అర్హుల అనంతరం G.O.No. 203, Dt : 4-6-2010 ప్రకారం పెన్షన్ లభించును.

**11.పెన్షన్ దరఖాస్తు :** :రిటైర్మెంట్‌కు 18 నెలల ముందుగానే దరఖాస్తు చేయవచ్చు. G.O.No.263, Dt:23-11-98 ద్వారా

సులభతరం చేయబడిన ఫార్మల్ అప్లికేషన్, ఎ.టి.సి. ఫారాలు, నామినేషన్‌లు, డిక్లరేషన్లను, సింగిల్ మరియు జాయింట్ ఫోటోలు ఇవన్నీ 4 సెట్లు ఉద్యోగి తన కార్యాలయాధిపతికి దాఖలు చేస్తే తన బాధ్యత తీరుతుంది. మిగిలిన ఫారాలన్నింటిని ఆఫీసువారే భర్తీ చేయాలి. కార్యాలయ అధిపతి పెన్షన్ మంజూరు చేస్తారు. విద్యాశాఖలో (G.O.Ms.No. 262 F & P Dt :23-11-98 & C & DSE Rc.No. 908/R-2/99, Dt : 20-10-99) ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వారికి MEO, Dy.I.O.S. ఉన్నత పాఠశాలల వారికి - ఆయా ప్రధానోపాధ్యాయులు మంజూరు చేసి నేరుగా ఎ.జి.కి పంపుతారు. ఎం.ఇ.ఓ., డిప్యూటీ ఐ.ఓ.ఎస్‌ల యొక్క పెన్షన్ ఫారాలు మరియు ఎయిడెడ్ పాఠశాలలలో పనిచేయు అందరి ఫారాలు DEO ద్వారా పంపాలి. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పెన్షన్ ఫారాలు డిప్యూటీ ఇ.వో ద్వారా నేరుగా ఎ.జి.కి పంపబడును. రిటైరైన తర్వాత వేతనం పెరిగితే రివిజన్ కొరకు పంపాలి. పెరిగిన డి.ఎ. ద్వారా గ్రాట్యుటీ తేడా కొరకు రివిజన్ ప్రతిపాదనలు అవసరం లేకుండా పెరిగిన మొత్తానికి ఆథరైజేషన్ లెటర్ సంబంధిత ట్రెజరీలకు పంపగలమని G.O.Ms.No. 151, dt : 8-6-2012 ద్వారా ఉత్తర్వులిచ్చారు.

<u>12. ఏంటిసిపేటరీ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ</u> Rule 51 : రిటైరయ్యేనాటికి పెన్షన్, మరణించగానే వెంటనే ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ విడుదల కాకపోతే, చివరి వేతనం ప్రకారం లెక్కించబడిన పెన్షన్ నుండి 90% మండి ఏంటిసిపేటరీ పెన్షన్ చెల్లించాలి. గ్రాట్యుటీలో 80% చెల్లించబడుతుంది. ఏంటిసిపేటరీ ఫ్యామిలీ పెన్షన్, పెన్షన్‌లో 90% చెల్లించాలి. దీనిపై డియర్‌నెస్ రిలీఫ్ (DR) కూడా చెల్లించబడుతుంది.(G.O.No. 186 Fin.Dt:24-5-2010)

<u>13. పెన్షన్ కన్సాలిడేషన్</u> 1-7-08 కన్నా ముందు పదవీ విరమణ చేసినవారికి 1.7.2008 నాటి బేసిక్ పెన్షన్‌కు 42.39% డి.ఎ. / రిలీఫ్ ను, 39% ఫిట్‌మెంట్‌ను కలుపగా వచ్చిన మొత్తం (పై రూపాయకు సవరించి) కన్సాలిడేషన్ పెన్షన్‌గా నిర్ణయించబడుతుంది. దీని నుండి కమ్యూటెడ్ పెన్షన్ భాగము మినహాయించబడి మిగిలినది చెల్లించబడుతుంది. ఈ కన్సాలిడేషన్ పెన్షన్ అమలులోనున్న డియర్‌నెస్ రిలీఫ్‌కూడా చెల్లించబడును. G.O.No. 100, Dt ; 6-4-2010 ప్రకారం పెన్షన్ కన్సాలిడేషన్ నిర్ణయించబడును.

<u>14. వాలంటరీ రిటైర్మెంట్</u> Rule 43 : 20 సం.ల అర్హతాయుక్త సర్వీసు తరువాత 3 నెలల ముందు నోటీసు ఇచ్చి ఉద్యోగి ఐచ్ఛికంగా రిటైర్ కావచ్చు. వాలంటరీ రిటైర్మెంట్ అనుమతికై ఉద్యోగి ఆరోగ్యంగా వున్నట్లు, డ్యూటీ చేయుటకు అర్హత కలిగినట్లు ఇద్దరు వైద్యులచే (Civil Surgeons) సర్టిఫికెట్ సమర్పించాలి. అనారోగ్యము, వున్నత విద్యాభ్యాసమునకు పెట్టిన జీతనష్టపు సెలవు తప్ప, మరే ఇతర జీతనష్టపు సెలవు అర్హత గల సర్వీసుగా పరిగణించబడదు. 5 సం. మించకుండా సర్వీసు వెయిటేజి ఇస్తారు. వాలంటరీ రిటైర్మెంట్‌కు పెన్షన్ కమ్యూటేషన్‌తో సహా అన్ని సౌకర్యాలు వున్నాయి.

<u>15. అనారోగ్య కారణాల వల్ల పదవీ విరమణ :</u> Rule 37 : 5 సం.ల సర్వీసు మిగిలివుండగా ఉద్యోగి పనిచేయులేని స్థితిలో వైద్యుని ధృవపత్రము ఆధారంగా పదవీ విరమణ చేయవచ్చును. అలా పదవీ విరమణ చేసిన ఉద్యోగి వారసులకు అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్ స్థాయికి మించని ఉద్యోగం ఇవ్వబడును.

<u>16. బ్యాంకుల ద్వారా పెన్షన్ చెల్లింపు :</u> దాదాపు అన్ని పబ్లిక్ సెక్టారు బ్యాంకుల ద్వారా పెన్షన్ చెల్లించబడే సౌకర్యం 1.11.85 నుండి అమలులోనికి వచ్చింది. ఏ బ్యాంకు ద్వారా పెన్షన్ చెల్లింపు కోరేదీ పెన్షన్ దరఖాస్తులో పేర్కొనాలి. బ్యాంక్ అకౌంట్‌ను స్పౌజ్‌తో కూడి జాయింట్ అకౌంట్ తెరవాలి. ప్రస్తుతం ట్రెజరీ ద్వారా కాకుండా తప్పనిసరిగా బ్యాంక్ ద్వారానే తీసుకునే పద్ధతి అమలు జరుపబడుతుంది. లైఫ్ సర్టిఫికెట్ ప్రతి నవంబర్‌లో ఫోటో అటెస్టేషన్‌తో జతపరచి ఇవ్వాలి.

<u>17(a) పెన్షన్ కమ్యూటేషన్ :</u> 1.4.99 కన్నా ముందైతే 1/3 వంతు మించకుండా ఆ తర్వాత 40% పెన్షన్ కమ్యూటేషన్ చేసుకొనవచ్చు. మొత్తాన్ని దగ్గర రూపాయలకు సవరించాలి. దరఖాస్తు చేసిన తేదీన (నాన్‌మెడికల్) లేదా వైద్య పరీక్ష తేదీన (రాబోయే పుట్టిన తేదీనాటి వయస్సుకు) అమలులో వున్న కమ్యూటేషన్ విలువలు వర్తిస్తాయి. కమ్యూటేషన్ మొత్తం తీసుకున్న తేదీ నుండి పెన్షన్‌లో తగ్గింపు ప్రారంభమవుతుంది. కమ్యూట్ చేసిన పెన్షన్ భాగానికి కూడా డి.ఎ. చెల్లిస్తారు. పెన్షన్ ఫారాలలో వున్న కమ్యూటేషన్‌కు సంబంధించిన కాలంలో 40% లేదా Maximum Admissible అని నింపితే సరిపోతుంది. వేరే ఫారం వుండదు. ఈ పెన్షన్ ఫారాలు మంజూరు చేయు అధికారికి రిటైరైన ఒక సం.లోగా చేరాలి, లేనిచో మెడికల్ బోర్డుకు వైద్య పరీక్ష నిమిత్తం వెళ్లవలసి వుంటుంది. (దానివలన కొంత నష్టం రావొచ్చు.) 1.4.99 నుండి కమ్యూటేషన్ 40%కు G.O.Ms.No. 58 F & P Dt : 6-9-99 ద్వారా పెంచబడినది.

Medical Invalidation ద్వారా రిటైరైన వారికి కమ్యూటేషన్ అవకాశం లేదు.

రిటైరైన వారికి ఒక సం. తర్వాత పెన్షన్ దరఖాస్తు పంపినను కమ్యూటేషన్ రాదు. మెడికల్ ఎగ్జామినేషన్‌కు వెళ్ళవలసి వుంటుంది.

(b) <u>కమ్యూటేషన్ సూత్రం :</u> కమ్యూటేషన్ చేయదలచిన పెన్షన్ ×12×కమ్యూటేషన్ విలువ= కమ్యూటేషన్ మొత్తం CVP G.O.No. 100 Fin. Dt : 6-4-2010 ద్వారా 1.2.2010 నుండి అమలయ్యే రీతిలో కొత్త కమ్యూటేషన్ టేబుల్ ఇవ్వబడినది. చూడండి.

<u>18. కమ్యూటేషన్ వైద్యపరీక్ష</u> పెన్షన్ మంజూరు కాకపోయినా రిటైరైన ఏడాదిలోపు కమ్యూటేషన్ దరఖాస్తును సంబంధిత అధికారికి పంపితే వైద్యపరీక్ష అవసరం లేదు. ఏడాది దాటి దరఖాస్తు చేస్తే కమ్యూటేషన్ మొత్తం రూ.15,000 లోపు వుంటే జిల్లా వైద్యాధికారి నుండి, అంతకుపైన అయితే మెడికల్ బోర్డు నుండి ధృవపత్రం పొందాలి. (G.O.Ms.No. 8 F&P Dt : 7-1-80) ప్రస్తుతం పెన్షన్ ఫారంలోనే కమ్యూట్ చేయదలచిన మొత్తం తెలిపే అవకాశం వుంది. అందువలన రిటైర్మెంట్‌కు కనీసం 4 నెలల ముందు పంపినా చాలు. సకాలంలో అందుతుంది. మెడికల్ బోర్డుకు, వైద్య పరీక్షకు వెళ్లనవసరం లేదు.

<u>19. కమ్యూటేషన్ చేసిన పెన్షన్ తిరిగి చెల్లింపు</u> Restoration of commutted pension : రిటైర్మెంట్‌తోపాటే కమ్యూటేషన్ జరిగితే రిటైర్మెంట్ తేదీ నుంచి 15 సం. నిండిన్నప్పటి నుండి, కమ్యూటేషన్ విడిగా జరిగితే ఆ తేదీ నుండి 15 సం.లు నిండిన్నప్పటి నుండి కమ్యూటెడ్ పెన్షన్ భాగం తిరిగి చెల్లించబడుతుంది.

<u>20. డిస్మిస్ అయిన ఉద్యోగికి పెన్షన్ :</u> సాధారణంగా వివిధ తప్పిదాల వల్ల డిస్మిస్ కాబడిన ఉద్యోగి మొత్తం సర్వీసు కోల్పోతాడు. దీనిలో పెన్షనరీ బెనిఫిట్స్ రావు. (రూల్-24) అయితే రూల్-40 ప్రకారం కాంపెన్సేట్ అలవెన్స్ రిటైరై వుంటే వచ్చు పెన్షన్, గ్రాట్యుటీలలో 2/3 వంతు పెన్షన్ లేదా గ్రాట్యుటీ లేదా రెండు గానీ ప్రత్యేక పరిస్థితులలో మంజూరు చేయవచ్చును.

<u>21. పెన్షన్ నిబంధనలు :</u> రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇకపై పెన్షన్ మరియు జి.పి.ఎఫ్. ఫైనల్ విత్‌డ్రాయల్ ప్రతిపాదనలు G.O.Ms.No. 228, తేది:24.8.2012 ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సంపుటకు నూతన విధి విధానాలు రూపొందిస్తూ ప్రభుత్వం నిబంధనల మేరకు పదవీ విరమణ చేయబోతున్న ఉద్యోగులు పెన్షన్ పొందుటకు "ఎలక్ట్రానిక్ పెన్షన్ కమ్ ప్రావిడెంట్ ఫండ్ ఫైనల్ విత్‌డ్రాయల్" దరఖాస్తు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.